సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్ .బి .ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్ :91 22 2266 0502/ ఫ్యాక్స్ :91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

జనవరి 30, 2023

# ఇల్కల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్. ఇల్కల్, కర్ణాటక పై భారతీయ రిజర్వు బ్యాంకు ద్రవ్య జరిమానా విధింపు

ఇల్కల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్. ఇల్కల్, కర్ణాటక ('బ్యాంక్') పై, "ఆదాయ గుర్తింపు మరియు ఆస్తుల వర్గీకరణ, కేటాయింపులు (ప్రొవిజనింగ్) మరియు ఇతర సంబంధిత విషయాలు - పట్టణ సహకార బ్యాంకులు (UCBలు)" సంబంధిత విషయాలపై భారతీయ రిజర్వు బ్యాంకు (RBI) జారీ చేసిన ఆదేశాలను పాటించనందులకు/ఉల్లంఘించినందులకు, RBI జనవరి 23, 2023 నాటి ఉత్తర్వు ద్వారా, ₹1.00 లక్ష (ఒక లక్ష రూపాయలు మాత్రమే) ద్రవ్య జరిమానా విధించింది. RBI జారీ చేసిన పైన పేర్కొన్న ఆదేశాలను పాటించడంలో బ్యాంక్ వైఫల్యాన్ని పరిగణనలోకి తీసుకొంటూ, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (సహకార బ్యాంకులకు వర్తించే మేర) లోని సెక్షన్ 46(4) (i) మరియు సెక్షన్ 56 తో కలిపి, సెక్షన్ 47A (1)(c) లోని అధికారాలను వినియోగించుకొని RBI ద్వారా ఈ జరిమానా విధించబడింది.

ఈ చర్య నియంత్రణ అనుపాలనల లోపాలపై ఆధారపడి తీసుకున్నదే తప్ప, బ్యాంక్ తన వినియోగదారులతో కుదుర్చుకున్న ఏదైనా లావాదేవీ లేదా ఒప్పందం యొక్క చెల్లుబాటుపై వ్యక్తీకరించే అభిప్రాయంగా మాత్రం అన్వయించుకోరాదు.

## నేపథ్యము

బ్యాంక్ యొక్క మార్చి 31, 2021 నాటి ఆర్థిక స్థితి ఆధారంగా చేపట్టిన తనిఖీ నివేదిక, మిగతావాటితో కలిపి, బ్యాంక్ నిర్దిష్ట నిరర్థక ఖాతాలను ప్రామాణిక(స్టాండర్డ్) ఆస్తులుగా తప్పుగా వర్గీకరించినట్లు వెల్లడించింది. దీని ఆధారంగా, ఆదేశాలను పాటించనందుకు అపరాధ రుసుము ఎందుకు విధించకూడదో కారణం చూపాలని కోరుతూ బ్యాంక్ కు వొక నోటీసు జారీ చేయబడింది.

బ్యాంక్ యొక్క ప్రత్యుత్తరం మరియు వ్యక్తిగత విచారణ లోని మౌఖిక అంశాలను పరిగణనలోకి తీసుకున్న తదుపరి, ఈ విషయంలో బ్యాంక్ ద్వారా RBI జారీ చేసిన ఆదేశాల ఉల్లంఘన జరిగిందని పైన పేర్కొన్న అభియోగం వాస్తవమని మరియు అపరాధ రుసుము విధించదగినదిగా, భారతీయ రిజర్వు బ్యాంకు నిర్ధారణకు వచ్చింది.

**(యోగేష్ దయాల్)**
చీఫ్ జనరల్ మేనేజర్

**పత్రికా ప్రకటన: 2022-2023/1634**